ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 30.03.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నమో యాప్ ద్వారా అస్సాం, పుదుచ్చేరి బిజెపి కార్యకర్తలతో 'మేరా బూత్ సబ్సే మజ్బూత్' సంవాద్ కార్యక్రమంలో ప్రసంగిస్తారు.
2. దేశంలోని బ్యాంకులు కస్టమర్ల డేటా - భద్రత, గోప్యతను పాటించడానికి చట్టపరమైన, నియంత్రణ విధానంలో పనిచేస్తాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.
3. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలతో పాటు పశ్చిమ బెంగాల్ మొదటి విడత ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం ఈరోజు నోటిఫికేషన్ విడుదల చేసింది.
4. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లో భాగంగా ఈరోజు గౌహతిలో రాజస్థాన్ రాయల్స్ - చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది.

## PM-MERA BOOTH SABSE MAZBOOT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నమో యాప్ ద్వారా అస్సాం, పుదుచ్చేరి బిజెపి కార్యకర్తలతో 'మేరా బూత్ సబ్సే మజ్బూత్' సంవాద్ కార్యక్రమంలో ప్రసంగిస్తారు. గత దశాబ్ద కాలంలో అస్సాం సాధించిన అభివృద్ధిని ప్రశంసించిన ఆయన, పుదుచ్చేరి ప్రజల ఆకాంక్షలను ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చిందని పేర్కొన్నారు. రెండు ప్రాంతాల్లోనూ డబుల్ ఇంజన్ ప్రభుత్వం పట్ల ప్రజలు ఆసక్తిగా ఉన్నారని మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు.

NSD

**LS-BANK CUSTOMER DATA**

దేశంలోని బ్యాంకులు కస్టమర్ల డేటా - భద్రత, గోప్యతను పాటించడానికి కఠినమైన చట్టపరమైన, నియంత్రణ విధానంలో పనిచేస్తాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. లోక్‌సభలో ఈరోజు జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడుతూ... భారతీయ రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన నో యువర్ కస్టమర్ KYC మార్గదర్శకాల ప్రకారం, కస్టమర్ సమాచారాన్ని గోప్యంగా ఉంచడం బ్యాంకుల బాధ్యత అని స్పష్టం చేశారు. డేటా అనేది కేవలం అవసరమైన ప్రాతిపదికన మాత్రమే సేకరించబడుతుందని, అవసరమైనప్పుడు మాత్రమే అధికారులతో పంచుకోవడం జరుగుతుందన్నారు. ఒకవేళ డేటా మోసపూరితంగా, అనధికారికంగా షేర్ చేయబడితే, బాధితులు ఆర్‌బిఐ, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని, అటువంటి ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకుంటారని నిర్మలా సీతారామన్ తెలియజేశారు.

**S/B-NIRMALA SITHARAMAN**

NSD

**BRS MLC's SUSPEND:**

అక్రమ మైనింగ్ అంశంలో రాఘవ కన్‌స్ట్రక్షన్స్ వ్యవహారంపై సభా సంఘం వేయాలని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని తెలంగాణ శాసన మండలిలో ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి సభ్యులు ఆందోళన చేపట్టారు. ఛైర్మన్ పోడియం వద్దకు వచ్చి ప్లకార్డులు పట్టుకుని ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. ఈ అంశంపై సీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ స్పష్టం చేశారని, సభ సజావుగా సాగేందుకు సభ్యులు సహకరించాలని మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. మరోవైపు, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కూడా సభా కార్యక్రమాల నిర్వహణకు సహకరించాలని కోరారు. సభ గౌరవాన్ని కాపాడాలని కోరినప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఆందోళన కొనసాగించడంతో మండలి నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు.

ప్రెస్ నోట్

**EC-NOTIFICATION-TN-WB**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలతో పాటు పశ్చిమ బెంగాల్ మొదటి విడత ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం ఈరోజు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. తమిళనాడులోని మొత్తం 234 నియోజకవర్గాలకు, పశ్చిమ బెంగాల్‌లోని 152 నియోజకవర్గాలకు వచ్చే నెల 23వ తేదీన పోలింగ్ జరుగుతుంది. నామినేషన్ల దాఖలుకు వచ్చే నెల 6వ తేదీ చివరి గడువు కాగా, ఉపసంహరణకు 9వ తేదీ వరకు సమయం ఉంది.

NSD

**WB - VOTER LIST**:

పశ్చిమ బెంగాల్‌కు చెందిన నాలుగవ అనుబంధ ఓటరు జాబితాను ఎన్నికల సంఘం నిన్న రాత్రి విడుదల చేసింది. కొత్త జాబితా వెలువడినప్పటికీ, ఖచ్చితంగా ఎంతమంది పేర్లు చేర్చబడ్డాయి లేదా తొలగించబడ్డాయి అనే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. నిన్నటి జాబితాలో సుమారు 2 లక్షల మంది కొత్త ఓటర్ల పేర్లు ఉన్నట్లు కమిషన్ వర్గాలు వెల్లడించాయి. దీంతో కలిపి, ఇప్పటి వరకు విడుదలైన నాలుగు అనుబంధ జాబితాల ద్వారా సుమారు 35 లక్షల పేర్లు ప్రచురితమయ్యాయి.

NSD

**BIHAR-RESIGNATION**

బీహార్ ముఖ్యమంత్రి, JD(U) అధ్యక్షుడు నితీష్ కుమార్ శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజ్యసభకు ఎన్నికైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. నితీష్ కుమార్ రాజీనామా లేఖను శాసనమండలి ఛైర్మన్ అవధేష్ నారాయణ సింగ్‌కు జేడీయూ ఎమ్మెల్సీ సంజయ్ గాంధీ అందజేశారు. ఇది రాజ్యాంగపరమైన ప్రక్రియలో భాగమని సీనియర్ మంత్రి విజయ్ కుమార్ చౌదరి పాట్నాలో మీడియాకు వివరించారు. కాగా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, నూతనంగా ఎన్నికైన రాజ్యసభ ఎంపీ నితిన్ నబిన్ కూడా ఈరోజు తన బీహార్ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నారు. బంకీపూర్ నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. నితిన్ నబిన్ తన

రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్ సరోగికి అందజేశారు.

NSD

**GOVT- KEROSENE NOTIFICATION**

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఇంధన సరఫరాపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం ఒక కీలక గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దేశంలోని 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 'సుపీరియర్ కిరోసిన్ ఆయిల్' పంపిణీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సాధారణ పరిస్థితుల్లో కిరోసిన్ వాడకాన్ని నిలిపివేసిన ప్రాంతాల్లో కూడా, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వంట, వెలుతురు అవసరాల కోసం ప్రజలకు మద్దతుగా నిలవడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశ్యం.

NSD

**SL PREZ FUEL-INDIA**

పశ్చిమ ఆసియా సంక్షోభం కారణంగా శ్రీలంక ఎదుర్కొంటున్న ఇంధన కొరతను అధిగమించడానికి భారత్ అందించిన సత్వర సహకారం పట్ల ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార దిస్సానాయకే కృతజ్ఞతలు తెలిపారు. శ్రీలంకలోని ఇంధన సమస్యపై తాను ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో చర్చించినట్లు సామాజిక మాధ్యమలో పేర్కొన్నారు. ఈ చర్చల ఫలితంగా, శనివారం నాటికి 20 వేల మెట్రిక్ టన్నుల డీజిల్, 18 వేల మెట్రిక్ టన్నుల పెట్రోల్‌తో కూడిన మొత్తం 38 వేల మెట్రిక్ టన్నుల పెట్రోలియం నిల్వలు కొలంబోకు చేరుకున్నాయని ఆయన వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో శ్రీలంకలో ఇంధన సరఫరాను స్థిరీకరించడానికి ఈ డెలివరీ ఎంతగానో దోహదపడుతుందని భావిస్తున్నారు. క్లిష్ట సమయంలో భారతదేశం స్పందించిన తీరును అధ్యక్షుడు దిస్సానాయకే కొనియాడారు.

NSD

**LPG TANKERS**

యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో 94 వేల టన్నుల **LPG** తో వస్తున్న రెండు భారతీయ ట్యాంకర్లు హోర్ముజ్ జలసంధి గుండా సురక్షితంగా బయటపడ్డాయి. బిడబ్ల్యు టైర్,

బిడబ్ల్యు ఎల్మ్ అనే ఈ నౌకలు రానున్న రెండు రోజుల్లో ముంబై, మంగళూరు తీరాలకు చేరుకోనున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికాల మధ్య ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, గతంలో కూడా నాలుగు భారతీయ నౌకలు ఈ మార్గం ద్వారా సురక్షితంగా భారతదేశానికి చేరుకున్నాయి.

NSD

**KUWAIT-IRANIAN ATTACK**

కువైట్‌లోని విద్యుత్, నీటి శుద్ధి ప్లాంట్‌పై ఇరాన్ జరిపిన దాడిలో ఒక భారతీయ కార్మికుడు మరణించారు. ఈ దాడిలో భవనం దెబ్బతినడమే కాకుండా భారీగా ఆస్తి నష్టం సంభవించిందని కువైట్ ఇంధన మంత్రిత్వ శాఖ తెలిపింది. మరణించిన భారతీయ పౌరుడికి కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం సంతాపం వ్యక్తం చేసింది. బాధితులకు అవసరమైన సాయం అందించేందుకు కువైట్ అధికారులతో సమన్వయం చేసుకుంటున్నట్లు భారత రాయబార కార్యాలయం పేర్కొంది.

NSD

**IPL**

ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లో భాగంగా ఈరోజు గౌహతిలోని బర్సపరా క్రికెట్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ - చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. కాగా, నిన్న రాత్రి జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుపై, ముంబై ఇండియన్స్ జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 220 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం ముంబై ఇండియన్స్ 19.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది.

NSD

**SHUKLA MP-I 30.03.2026**

**PM-MERA BOOTH SABSE MAZBOOT**

Prime Minister and Senior BJP Leader Narendra Modi will address the party workers of Assam and Puducherry under Mera Booth Sabse Mazboot Samvaad via Namo App today. In a social media post, Mr Modi said that Assam's progress in the last decade is for everyone to see, and the state is known for its developmental strides across sectors. Mr Modi further noted that due to the development work, people are all set for five more years of the double-engine NDA government. In an another post, Mr Modi noted that the double-engine NDA Government has fulfilled the aspirations of the people of Puducherry over the last 5 years. He expressed his excitement to interact with the party workers of Puducherry.

**CB/SAKLEN/0533**

**SWATI:SAPNA DPP 30.03.2026**

**LS-BANK CUSTOMER DATA**

Union Finance Minister Nirmala Sitharaman has said that the banks in the country operate under a strict legal and regulatory framework to ensure the safety and confidentiality of customers' data. The Minister was replying to supplementaries during Question Hour in the Lok Sabha today. Ms Sitharaman said, under the Know Your Customer (KYC) framework and guidelines issued by the Reserve Bank of India, banks are required to maintain the secrecy of customer information. She informed that there are five different acts and banks have to comply with these laws. This includes State Bank of India Act, the Banking companies act, Regional Rural Banks Act, Credit Information and Companies Act, and Public Financial Institutions Act. The Minister said, the data is collected only on a need basis and shared with the authorities, when required. Ms Sitharaman said, in cases of fraud or unauthorized data sharing, complaints can be made to the RBI or relevant authorities, which take necessary action upon receiving such complaints.

**(S/B-NIRMALA SITHARAMAN)**

**<><>DIPENDRA/MAIL/1141 HRS**

**SWATI DP-I 30.03.206**

**EC-NOTIFICATION-TN-WB**

The Election Commission of India issued the notification for the assembly election in Tamil Nadu and the first phase of assembly poll in

West Bengal today. With the issuance of notification, filing of nomination papers has begun in the states. Single-phase polling for all 234 Assembly constituencies in Tamil Nadu and the first phase of voting for 152 constituencies in West Bengal will be held on the 23rd of next month. The last date for filing of nominations is 6th of next month, while scrutiny of papers will be taken up the next day. The last date for the withdrawal of candidature is 9th of next month.

<><><>**SAKLEN/1101 HRS**

**SHUKLA::SUMIT MP-I 30.03.2026**

**WB - VOTER LIST**

The Election Commission published the fourth supplementary voter list of West Bengal last night. However, even after the release of the new list, clarity is still missing on the exact number of names added and removed. Commission sources indicate that yesterday’s list includes around 2 lakhs new voter names. With this, the four supplementary lists together have published nearly 35 lakhs names. Meanwhile, as per the report received from the Election Commission about 40 lakhs names have been processed so far. But due to incomplete e-sign verification, many of these names have not yet appeared in the published lists.

**SANDIPON DASGUPTA/AVIRUP BHATTACHARYA/KOLKATA/MAIL/0704**

**SWATI DP-I 30.03.206**

**BIHAR-RESIGNATION**

Bihar Chief Minister and Janata Dal (United) President Nitish Kumar has resigned from his membership of the State Legislative Council, complying with constitutional provisions, after his recent election to the Rajya Sabha. JD(U) MLC Sanjay Gandhi submitted Nitish Kumar’s resignation letter to the Chairman of the Legislative Council, Awadhesh Narayan Singh. Talking to media persons in Patna, Senior Minister Vijay Kumar Chaudhary shared the information and said, the move was part of a constitutional process.

**S/B--VIJAY KUMAR CHAUDHARY**

An official announcement regarding the Chief Minister's resignation is expected soon. The JD(U) Chief was elected unopposed to the Upper House of Parliament on 16th of this month. Meanwhile, BJP National President and newly elected Rajya Sabha MP Nitin Nabin will resign from

his membership of the Bihar Legislative Assembly today. Mr Nabin shared the information in a social media post. He addressed his constituents from Bankipur assembly seat in Bihar, and reflected on his political journey. Mr Nabin said, he will continue to work tirelessly for the development of Bihar and the progress of his constituency, Bankipur. The BJP Chief has submitted his resignation to the party's State President, Sanjay Saraogi, who will forward it to Assembly Speaker Prem Kumar later today.

<><><>**DR. SAVITA PAREEK/ABHISHEK DAS/PATNA/MAIL/1204 HRS**

**SHUKLA MP-I 30.03.2026**

**GOVT- KEROSENE NOTIFICATION (For 0800/0815 hrs)**

The Government has issued a gazette notification allowing the distribution of Superior Kerosene Oil under the Public Distribution System to 21 States and Union Territories, citing the prevailing geo-political situation affecting energy supplies worldwide. The move is aimed at supporting cooking and lighting needs in areas where kerosene had been phased out under normal conditions.

**SAUMYA/0652**

**SWATI:SAPNA DP-II 30.03.2026**

**SL PREZ FUEL-INDIA**

Sri Lankan President Anura Kumara Dissanayake has expressed his gratitude towards India for its support in sending fuel to the country amid the West Asia crisis, following the arrival of a major petroleum shipment in Colombo. In a social media post, President Dissanayake said he had recently spoken with Prime Minister Narendra Modi regarding the fuel shortages being faced by Sri Lanka due to the ongoing conflict. He said, he is grateful for India's swift support after a consignment of 38,000 metric tonnes of petroleum, including 20,000 metric tonnes of diesel and 18,000 metric tonnes of petrol reached Colombo on Saturday. The shipment was arranged by Lanka IOC after earlier contracted supplies from the West Asia and Singapore were disrupted due to force majeure and logistical constraints. The latest delivery is expected to help maintain fuel supply

stability in Sri Lanka amid the ongoing disruptions. <><><>**DR. AHMED MUYEEN FAROOQI/COLOMBO/MAIL/1132 HRS**

**SHUKLA MP-I 30.03.2026**

**LPG TANKERS**

Two more Indian-flagged LPG tankers, carrying 94 thousand tonnes of LPG have crossed the war-affected Strait of Hormuz. The two LPG carriers - BW TYR and BW ELM - are expected to reach Indian shores in the next couple of days. While BW TYR is expected to arrive in Mumbai tomorrow, BW ELM is en route to New Mangalore with an estimated arrival date of April 1. The US and Israel attacks on Iran and Tehran's sweeping retaliation have all but halted shipping through the strait of Hormuz - the narrow shipping lane that is a conduit for oil and gas exports from Gulf countries to the world. Iran, however, last week said "non-hostile vessels" may transit the waterway after coordinating with Iranian authorities.

Previously, four Indian-flagged LPG tankers had safely sailed through the strait. Pine Gas and Jag Vasant, carrying 92 thousand 612 tonnes of LPG, reached Indian ports between March 26 and March 28. Prior to that, MT Shivalik and MT Nanda Devi, carrying about 92 thousand 712 tonnes of LPG, had reached Mundra port in Gujarat on March 16 and Kandla port on March 17.

**PTI/0650**

**SWATI:SAPNA DP-II 30.03.2026**

**KUWAIT-IRANIAN ATTACK**

Kuwait's Ministry of Electricity, Water and Renewable Energy has said that a service building at one of its power and water desalination plants was damaged in an Iranian attack, leading to the death of an Indian worker and causing significant material losses. According to ministry spokesperson Fatima Abbas Jawhar Hayat, the incident occurred last evening. Emergency and technical teams were deployed immediately, following established contingency plans, to contain the damage and maintain operations. Authorities also coordinated with security agencies to secure the affected site. The Ministry indicated that efforts are ongoing to ensure stability in electricity and water supplies, with teams working continuously to prevent disruption to essential services. Officials have urged the public to remain calm and rely on verified information from

official channels, while cautioning against the spread of unconfirmed reports.

<><><>**VINOD KUMAR/DUBAI/MAIL/1034 HRS**

**SWATI DP-I 30.03.206**

**INDIAN EMBASSY KUWAIT-CONDOLENCES**

Indian Embassy in Kuwait has extended condolences at the tragic demise of an Indian national due to an attack on a desalination facility in Kuwait yesterday. In a social media post, the Embassy said that it is closely coordinating with the Kuwaiti authorities to render all possible support and assistance.

**<><><> VISHNU/1041 HRS**

**IPL**

In IPL cricket, Mumbai Indians defeated Kolkata Knight Riders by six wickets in the second match at the Wankhede Stadium in Mumbai last night. Put into bat first, Kolkata Knight Riders posted a massive total of 220 for 4 with the help of captain Ajinkya Rahane's 67 runs.